TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

9043514736, 9840467131

J.M.Nayudu
Cell: 91 9840066999
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony, Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

చెన్నై | సంపుటి : 03 | సంచిక : 341 | మంగళవారం 08 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సిహెచ్. ముకుందరావు | పేజీలు : 04 | వేల : 03 | ONLINE E- PAPER

## ఏపీకి కేంద్రం భారీ శుభవార్త..

**-మోదీ పర్యటనకు ముందే తీపికబురు..**

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రాజధాని అమరావతి నిర్మాణానికి సహకారం అందిస్తామని బడ్జెట్‌లో చెప్పిన కేంద్రం.. ఆ మేరకు నిధులు విడుదల చేసింది. అమరావతి నిర్మాణానికి రూ.4,285 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ నిధుల నుంచి 25 శాతం నిధులను.. వీటికి అదనంగా తన వాటా కింద 750 కోట్ల రూపాయలను కలిపి కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.4,285 విడుదల చేసింది.




అమరావతిలో టెండర్ల ప్రక్రియను దాదాపుగా పూర్తి చేసిన ప్రభుత్వం త్వరలోనే పనులను మొదలుపెట్టనుంది.

## చిన్న లాజిక్.. పెద్ద బెనిఫిట్.. దటీజ్ లోకేష్..!

నారా లోకేష్ అంటే.. ఒకప్పుడు ఎలా ఉన్నా.. ఇప్పుడు మాత్రం ఆయన హవా.. ఆలోచనలు వేరేగా ఉన్నాయి. ఒకవైపు.. తన నియోజకవర్గంలో పునాదులు బలోపేతం చేసుకోవడంతోపాటు.. మరోవైపు.. రాష్ట్రంపై నా పట్టు సాధించేలా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో చిన్న చిన్న అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఆయన వేస్తున్న అడుగులు సక్సెస్ అయ్యాయి. ఎమ్మెల్యేగా గత ఏడాది తొలిసారి విజయం దక్కించుకు న్న నారా లోకేష్.. వెంటనే కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

అదే.. ప్రజాదర్బార్. వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని ఒకటి రెండు నెలలకు మాత్రవే పరిమితం చేయాలని నారాలోకేష్ అనుకున్నారు. కానీ, ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన స్పందన చూశాక.. నిరంతరా యంగా కొనసాగిస్తున్నారు.



నిజానికి ఈ కార్యక్రమం ద్వారా.. ప్రభుత్వం పెట్టే ఖర్చుకానీ.. వేదికల నిర్మాణం కానీ.. బహిరంగ సభలు కానీ ఉండవు.

# మహా పతనం

- ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రభావంతో ప్రపంచ మార్కెట్లు ఢమాల్
- వాల్ స్ట్రీట్ నుంచి దలాల్ స్ట్రీట్ దాకా రక్తపాతమే
- ఓ దశలో 5 శాతం పతనమైన భారత సూచీలు
- ఇంట్రాడేలో సెన్సెక్స్ 3,939 పాయింట్ల పతనం
- 2,226 పాయింట్ల నష్టంతో 73,137 వద్ద క్లోజ్
- అదే బాటలో నిఫ్టీ.. 742.85 పాయింట్ల నష్టం
- క్షణాల్లో రూ.20లక్షల కోట్ల సంపద ఆవిరి
- ట్రేడింగ్ ముగిసేసరికి రూ.14 లక్షల కోట్ల నష్టం
- భారీగా నష్టపోయిన ప్రపంచ మార్కెట్లు
- బ్రహ్మాండంగా ఉంది.. ద్రవ్యోల్బణమే లేదు!
- చమురు ధరలు, వడ్డీ రేట్లు తగ్గాయి: ట్రంప్
- ప్రతీకార సుంకాన్ని ఉపసంహరించకపోతే
- చైనాపై 50% అదనపు సుంకం
- ఒక్కరోజే గడువు.. అమెరికా అధ్యక్షుడి హెచ్చరిక

ట్రంప్ సుంకాల దెబ్బకు ప్రపంచ మార్కెట్లు కుదేలైపోయాయి. జపాన్ మొదలు.. అమెరికా దాకా.. అన్ని మార్కెట్లు దారుణంగా పతనమయ్యాయి. వాల్‌స్ట్రీట్ మొదలు.. దలాల్‌స్ట్రీట్ వరకు మార్కెట్లన్నీ 'బేర్'మన్నాయి. రక్తపాతం జరిగిందా? అన్నట్లుగా 'బ్లాక్ మండే' రోజున సూచీలన్నీ ఎరుపెక్కాయి.

అమ్మకాల హోరుతో సెన్సెక్స్ సోమవారం ఓ దశలో 5%(3,939 పాయింట్లు) వరకు నష్టపోయింది. ట్రేడింగ్ చివర్లో వాల్యూ బైయింగ్ కొనుగోళ్లతో 1,700 పాయింట్ల వరకు కోలుకుని 3%(2,226 పాయింట్లు) నష్టంతో 73,137.90 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 742 పాయింట్ల నష్టంతో రూ.22,161 పాయింట్ల వద్ద క్లోజైంది. మార్కెట్ల భారీ పతనంతో బీఎస్ఈలో నమోదైన కంపెనీల మార్కెట్ క్యాప్ సోమవారం ఒక్కరోజే రూ.14.09 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయి రూ.389.25 లక్షల కోట్లకు చేరింది. మార్కెట్ ప్రారంభంలో ఈ నష్టం రూ.20లక్షల కోట్లుగా ఉండగా.. మార్కెట్ క్లోజింగ్ సమయానికి కొంత కోలుకుంది. గడిచిన పది నెలల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఒక్క రోజులో ఈ స్థాయిలో నష్టపోవడం ఇదే




మొదటిసారి. ఇక ప్రపంచ మార్కెట్లు కూడా ఘోరమైన నష్టాలను చవిచూశాయి. హాంకాంగ్ మార్కెట్లు 13.6% నష్టపోయాయి. ఈ కోవలో వరుసగా తైవాన్(9.6%), జపాన్(9.5%), ఇటలీ(8.4%), సింగపూర్(8%) మేర పతనమయ్యాయి. స్వీడన్, చైనా, స్విట్జర్లాండ్ సూచీలకు కూడా 7% మేర నష్టం వాటిల్లింది.

మరింత కిందికే..!

మార్కెట్ల పతనం మంగళవారం కూడా కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. చైనా తన 34% శాతం ప్రతీకార సుంకాలను వెనక్కి తీసుకోకపోతే ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై సుంకాలను ప్రస్తుత 34 నుంచి 50 శాతానికి పెంచుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగాహెచ్చరించారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్ పతనానికి ఇప్పట్లో విరామం ఉంటుందనే సూచనలు కనిపించడం లేదు. గత ఏడాది అక్టోబరులో అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో.. "కమల గెలిస్తే.. మార్కెట్లు ఎరుపెక్కుతాయి. 1926 నాటి మాంద్యం తిరిగి వస్తుంది" అని ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే..! కమల గెలవకున్నా.. ట్రంప్ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించినా.. సుంకాల విధింపుతో మార్కెట్లు ఎరుపెక్కడం గమనార్హం..! మంగళవారం స్వల్పకాలానికి నిఫ్టీకి 21,700 దగ్గర గట్టి మద్దతు కనిపిస్తోందని, అది కూడా బ్రేకయితే 21,000 దిగువకు కూడా చేరే ప్రమాదం ఉ ందని సాంకేతిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## వంట గ్యాస్ మంట

**గృహ వినియోగ సిలిండర్‌పై రూ.50 పెంపు**
**ఉజ్వల వినియోగదారులకూ వర్తింపు**
**నేటి నుంచి అమల్లోకి**
**హైదరాబాద్‌లో 905కి చేరనున్న ధర**
**లీటరు పెట్రోల్, డీజిల్‌పై**
**రూ.2 చొప్పున ఎక్సైజ్ సుంకం పెంపు**
**వినియోగదారులపై భారం పడదు**
**ఎక్సైజ్ సుంకం పెంపుతో**
**సర్కారుకు రూ.32,000 కోట్లు**
**అంతర్జాతీయ మార్కెట్ ధరను బట్టి**
**గ్యాస్ ధర పెంచామన్న కేంద్ర మంత్రి**

వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధ రను సోమవారం ఏకంగా రూ.50 మేర పెంచింది. ఈ పెంపు సాధారణ వినియోగదారులకేకాకుండా ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుంది. కొత్త ధరలు మంగళవారం (8వ తేదీ) నుంచి అమల్లోకి వస్తాయని చమురు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. తాజా పెంపుతో ఢిల్లీలో సాధారణ వినియోగదారులు సిలిండర్‌కు రూ.853 చెల్లించాల్సి ఉంటుంది. స్థానిక పన్నులను బట్టి ధరలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటాయి. హైదరాబాద్‌లో ప్రస్తుతం సాధారణ వినియోగదారులు సిలిండర్‌కు రూ.855 చెల్లిస్తుండగా.. పెరిగిన ధరతో ఇది రూ.905 అవుతుంది. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్‌లో 19 లక్షలు, ఉమ్మడి రంగారెడ్డిలో 12-13 లక్షల మంది గృహ ఎల్‌పీజీ వినియోగదారులున్నారు. కేంద్ర ప్రభుత్వం సోమవారం లీటరు పెట్రోల్, డీజిల్‌పై రూ.2 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. అయితే ఈ పెంపు భారం వాహనదారులపై పడదని, ఇంధనాల రిటైల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు ఉండదని ఆయిల్ కంపెనీలు పేర్కొన్నాయి. మన దేశంలో వార్షికంగా 16,000 కోట్ల లీటర్ల పెట్రోల్, డీజిల్‌ను వినియోగిస్తున్నారు. ఈ ఇంధనాలపై రూ.2 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం వల్ల కేంద్ర ఖజానాకు రూ.32,000 కోట్ల వరకు సమకూరనుంది. పెంచిన ఎక్సైజ్ సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయి.

## అడవి తల్లి బాట ప్రారంభం: గిరిజన గ్రామాలకు అభివృద్ధి దిశగా పవన్ కళ్యాణ్ అడుగులు



**అన్నానగర్ న్యూస్:** ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పెదపాడులో అడవి తల్లి బాట కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. రూ. 2.12 కోట్లతో 2.2 కి.మీ బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. జన్ మన్ పథకం కింద గిరిజన గ్రామాల అభివృద్ధికి చేపట్టిన ఈ కార్యక్రమంలో, రహదారులు, పాఠశాలలు, తాగునీరు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీలు వంటి పలు వసతులు కల్పించనున్నట్టు తెలిపారు.

**12 అభివృద్ధి పనులకు ఆరు నెలల గడువు:**
పెదపాడు గ్రామస్తులతో ముఖాముఖి సమావేశంలో గ్రామస్తులు కోరిన 12 సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరించనున్నట్టు హామీ ఇచ్చారు.


**సంప్రదాయ స్వాగతం, కోదీ భాషలో ప్రసంగం:**
స్థానిక గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. కోది భాషలో ప్రసంగించి, సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఒక గిరిజనుడు అందించిన అడ్డాకుల టోపీ ధరించి మమేకతను చాటారు.

**పౌష్టికాహార కిట్ల పంపిణీ:**
అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో ముచ్చటించి, పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు.

**గిరిజన ఉత్పత్తుల ప్రదర్శన వీక్షన:**
చింతపండు, పనస, కాఫీగింజలు తదితర గిరిజన ఉ త్పత్తులను పరిశీలించారు.

**ప్రజల సమస్యలపై స్పందన:**
చాపరాయి గెడ్డ బ్రిడ్జి సమస్యపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కురిడీ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. పోరాటయాత్రలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి నిలబెట్టుకుంటున్న పవన్ కల్యాణ్‌ను గ్రామస్తులు 'మా దేవుడు వచ్చాడు' అంటూ పొగిడారు.

## మత్స్యకారుల సమస్యలపై కేంద్రం మౌనమేల? : స్టాలిన్



**విల్లివాకం న్యూస్:** మత్స్యకారుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం మౌనం వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ అన్నారు. ఆయన విడుదల చేసిన ఎక్స్ సైట్ పోస్ట్‌లో ఇలా తెలిపారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటున్న మన మత్స్యకారులు సముద్ర కెరటాలలో తమ జీవితాలను, జీవనోపాధిని వెదుక్కుంటూ రోజురోజుకూ జీవిస్తున్నారు. వారి జీవనోపాధిని కాపాడేందుకు, 02 ఏప్రిల్ 2025న మన సార్వభౌమ తమిళనాడు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానంపై కేంద్రప్రభుత్వం కళ్లు, చెవులు మూసుకుని మౌనంగా ఉంది. మన మత్స్యకారుల జీవనోపాధిని కాపాడేందుకు మరియు మెరుగుపరచడానికి తాను కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

HOMOEOPATHIC CLINIC
Dr. Kolli Raju Consultant
MBS(H), M.D. (Hom)
(35 Years Experienced)
Dr. Parasa Radhamma
DHMS, M.B.S.(Homoeo)
Plot No. 137/33, 3rd Lane, Kamaraj Nagar, 5th East Street, Tiruvanmiyur, Near Bus Depot, Chennai - 600 041.
Consultation Offline and Online also available
WhatsApp Number :
94443 46846

Sri Muneswara
Mob : 90032 12627 / 90032 33359
ஸ்ரீ ஸ்ரீனிவாசா ரியல் எஸ்டேட்
SRI SRINIVASA REAL ESTATE
Land Buying & Selling
No.98, Thiruneelaganda Nagar, Kavangarai, Chennai - 600 066. Email : mukeshnaveen.mg@gmail.com



# పాఠశాలలకు వేసవి సెలవుల పొడిగింపు?



**విల్లివాకం న్యూస్:** పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేష్ పొయ్యమొళి మీడియాతో సమావేశమయ్యారు. తమిళనాడులో 1 నుంచి 3 తరగతులకు వేసవి సెలవులు 12వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. అదేవిధంగా 4, 5 తరగతులకు 18వ తేదీ నుంచి, 6 నుంచి 9వ తరగతి వరకు 25వ తేదీ నుంచి వేసవి సెలవులు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో వేసవి తాపం కారణంగా తమిళనాడులోని పాఠశాలలకు సెలవులు పొడిగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేష్ పొయ్యమొళి సోమవారం తిరుచ్చిలో మీడియాతో సమావేశమయ్యారు. ఆయనను పాఠశాలలకు వేసవి సెలవుల పొడిగింపుపై అడిగారు. అన్బిల్ మహేశ్ సమాధానమిస్తూ.. పాఠశాలల ప్రారంభానికి సంబంధించి వాతావరణ నిర్వహణ కమిటీ సిఫార్సు చేస్తుందన్నారు. దాని ఆధారంగా జూన్‌లో ఏ తేదీన పాఠశాలలు తెరవాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నామని చెప్పారు.

# గ్యాస్ సిలిండర్ ధర పెంపును ఉపసంహరించుకోవాలి!



**విల్లివాకం న్యూస్:** పిఎంకె వ్యవస్థాపకుడు రామదాస్ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇలా ఉంది. తమిళనాడుతో సహా దేశవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్‌పై 50 రూపాయలు పెంచారు. దీంతో చెన్నైలో ఒక్క సిలిండర్ ధర రూ.818.50 నుంచి రూ.868.50కి పెరిగింది. ఇది పేద, మధ్యతరగతి ప్రజలపై దాడి. గ్యాస్ ధర పెంచడానికి ప్రభుత్వం చెబుతున్న కారణాలు ఆమోదయోగ్యం కాదు. ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 60 డాలర్లకు పడిపోయింది. అంతే కాకుండా గతంలో చమురు కంపెనీల నష్టాలను భర్తీ చేసినందున పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలో తగ్గే అవకాశం ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరీ గత వారం చెప్పారు. కానీ, అందుకు విరుద్ధంగా వంటగ్యాస్ ధర రూ.50 పెంచడం సరికాదన్నారు. అదే విధంగా ముడిచమురు ధర తగ్గడం వల్ల చమురు కంపెనీలకు పెట్రోలు, డీజిల్ అమ్మకాల లాభం పెరిగినా కేంద్ర ప్రభుత్వం మాత్రం వినియోగదారులకు వెళ్లకుండా పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.2 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం దుర్మార్గమన్నారు. ఇది చమురు కంపెనీలకు సేవ చేయడమే. వారు ప్రజలను దోపిడీ చేయకూడదు. చమురు కంపెనీలు వెంటనే వంట గ్యాస్ ధరల పెంపును వెనక్కి తీసుకోవాలి. అలాగే ఎక్సైజ్ సుంకం పెంపును ఉపసంహరించుకోవడం ద్వారా పెట్రోల్, డీజిల్ ధరలు కనీసం రూ.2 తగ్గేలా కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వాలన్నారు.

# మత బోధకునిపై లైంగిక కేసు




**విల్లివాకం న్యూస్:** పాస్టర్ జాన్ జెబరాజ్ కోయంబత్తూరులో క్రైస్తవ మతపరమైన పాటలకు సోషల్ మీడియాలో ప్రసిద్ధి చెందారు. కోయంబత్తూరులోని కింగ్ జనరేషన్ క్రిస్టియన్ ప్రేయర్ హాల్‌లో బోధకుడిగా పనిచేస్తున్నాడు. కాగా, గత ఏడాది మే 21న మత బోధకుడు జాన్ జెబరాజ్ ఇద్దరు బాలికలను లైంగికంగా వేధించాడు. కోయంబత్తూరులోని జిఎన్ మిల్స్ ప్రాంతంలోని తన ఇంట్లో జరిగిన పార్టీ సందర్భంగా జాన్ జెబరాజ్ ఇద్దరు బాలికలను లైంగికంగా వేధించాడు. బాధిత బాలికల ఫిర్యాదు మేరకు కోయంబత్తూరులోని అన్ని మహిళా పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి మత బోధకుడు జాన్ జెబరాజ్‌పై విచారణ చేపట్టారు. కేసు నమోదు కాగా, జాన్ జెబరాజ్ పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# తెన్కాసి కాశీ విశ్వనాథ ఆలయంలో 18 ఏళ్ల తర్వాత ఘనంగా కుంభాభిషేకం



**అన్నానగర్ న్యూస్:** తెన్కాసిలోని ప్రసిద్ధ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో 18 ఏళ్ల తర్వాత ఏప్రిల్ 7న మహా కుంభాభిషేక వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయంలో గత కొన్ని నెలలుగా పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక, భక్తుల కోరిక మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఏప్రిల్ 3న యాగశాల పూజలతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రతిరోజూ స్వామి మరియు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు, యాగాలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు విఘ్నేశ్వర పూజలతో ప్రారంభమై, సాయంత్రం 5 గంటలకు మహా కుంభాభిషేకం జరిగింది. ఉదయం 9 గంటలకు ఆలయ రాజగోపురం, విమానగోపురం మరియు ప్రధాన విగ్రహాలకు మహా అభిషేకం నిర్వహించారు. తమిళనాడు మొత్తం నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి పాల్గొన్నారు. శైవ భక్తులతో తెన్కాసి నగరం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# వేలూరు టీవీ కె ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



**వేలూరు న్యూస్:** వేలూరు పడమర జిల్లా 34వ డివిజన్ టీవీకి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు ఇందులో టీవీ కే కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇందులో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వేల్మురుగన్ జైన్ సెక్రటరీ శ్రీనివాసన్ కోశాధికారి ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్ కర్నూల్ ఇంతియాజ్ డివిజన్ కార్యదర్శి భరత్ కార్తీ శివ తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల దప్పిక తీర్చేందుకు... తెలుగు సంఘం చిరు ప్రయత్నం.



**చెన్నై న్యూస్:** అసలే మండే ఎండలు, జనం ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి, అయితే మన చుట్టూ ఉంటూ ఉన్న మూగజీవాల దప్పిక తీర్చేందుకు తెలుగు సంఘ నిర్వాహకులు చిరు ప్రయత్నం చేశారు... పలువురు అభినందిస్తున్నారు. చెన్నై, పుళల్ కావంగరై తెలుగు వెల్ఫేర్ అసోసియేషన్ వారు, కావంగరై, పుళల్, రెడ్ హిల్స్, తదితర ప్రాంతాలలో అధిక సంఖ్యలో పశువులు, మూగజీవాలు సంచరిస్తూ ఉంటాయి. త్రాగునీటి కోసం ఎంతో ఇబ్బందులు పడుతూ ఉన్నాయి. వాటి అవసరతను గుర్తించిన తెలుగు సంఘం తమ వంతు సాయంగా జన సంచారం లేని ప్రాంతంలో పశువులు తిరిగి ప్రాంతాలను గుర్తించి వాటికోసం వేసవిలో దప్పిక తీర్చేందుకు వారి సొంత నిధులతో త్రాగునీటి తొట్టిలను ఏర్పాటు చేశారు. వీటిని సోమవారం తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసి వాటిని నీటితో నింపగా పశువులు ఎంతో సంతోషంతో నీటిని తాగుతుండడం చూసి పలువురు సంఘ నిర్వాహకులను అభినందిస్తున్నారు. ఈ ఏర్పాట్లను సంఘ గౌరవాధ్యక్షులు లయన్ జి మురళి, ప్రెసిడెంట్ పి నరసింహారావు, సెక్రెటరీ ఎం చిట్టిబాబు, ట్రెజరర్ ఎం మునుస్వామి, సంఘ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# శివాజీ హౌస్ కేసు: అఫిడవిట్ దాఖలు చేయాలని రామ్‌కుమార్‌ను కోర్టు ఆదేశించింది





**గిండి న్యూస్:** శివాజీ ఇంటిపై తనకు ఎటువంటి హక్కులు లేవని, భవిష్యత్తులో దానిపై హక్కులు కోరనని పేర్కొంటూ అఫిడవిట్ దాఖలు చేయాలని నటుడు శివాజీ పెద్ద కుమారుడు రామ్‌కుమార్‌ను హైకోర్టు ఆదేశించింది. రామ్‌కుమార్ కొడుకు తీసుకున్న రుణం తిరిగి చెల్లించనందుకు అతని ఇంటిని జప్తు చేయమని అన్నై ఇల్లం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ నటుడు ప్రభు దావా వేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా ప్రభు తరపు వాదనలు వినిపిస్తూ, "నా సోదరుడు రామ్‌కుమార్ తీసుకున్న రుణం కోసం నాకు చెందిన రూ.150 కోట్ల విలువైన ఆస్తులను స్తంభింపజేయాలని కోర్టు ఆదేశించింది. నా జీవితంలో నేను ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకోలేదు" అని అన్నారు. దీనికి, "రామ్ కుమార్ నీ మీ అన్నయ్య కాదా? ఆ అప్పులు ఇప్పుడు తీర్చేసి, తర్వాత అతని దగ్గర వసూలు చేయగలరా?" అని న్యాయమూర్తులు అడిగారు. దీనికి ప్రతిస్పందనగా, ప్రభు తరపు న్యాయవాది, "రామ్ కుమార్ చాలా మంది నుండి అప్పులు తీసుకున్నాడు. మేము సహాయం చేయలేము" అని చెప్పాడు. ఈ కేసు దర్యాప్తు సమయంలో, రామ్‌కుమార్ తరపు వారు "అతనికి తల్లి ఇంటితో ఎటువంటి సంబంధం లేదు" అని పేర్కొన్నారు. శివాజీ ఇంటిపై తనకు ఎటువంటి హక్కులు లేవని, భవిష్యత్తులో దానిపై హక్కులు కోరనని పేర్కొంటూ అఫిడవిట్ దాఖలు చేయాలని నటుడు శివాజీ పెద్ద కుమారుడు రామ్‌కుమార్‌ను హైకోర్టు ఆదేశించింది.

# ఒడిలో భారం లేదు, దారిలో భయం లేదు": ఎడప్పాడి వ్యాఖ్యలకు మంత్రి రఘుపతి కౌంటర్



**అన్నానగర్ న్యూస్:** వేరే రాష్ట్రంలో %జూూహీూజ% కేసును విచారించడానికి భయపడుతున్నారా అని డీఎంకే ప్రశ్నిస్తున్నదని, ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిస్వామి ప్రభుత్వాన్ని విమర్శించారు. దీనిపై మంత్రి రఘుపతి విలేకరుల సమావేశంలో స్పందించారు. ఆయన ఈ కింద వివరాలను వెల్లడించారు:

%జూూహీూజ% పిటిషన్ వేరే రాష్ట్ర కోర్టుకు కేసును బదిలీ చేయాలని దాఖలు చేయలేదని మంత్రి తెలిపారు. "%జూూహీూజ% కి సంబంధించిన అన్ని కేసులను కలిపి విచారించాలని మేము సుప్రీంకోర్టును కోరాము. గతంలో జయలలిత అవినీతి కేసును వేరే రాష్ట్రంలో విచారణ చేయాలని మీరు డిమాండ్ చేశారు. ఇప్పుడు %జూూహీూజ% కేసులను డీఎంకే చూస్తుంది. ప్రభుత్వం భయపడదు. ఒడిలో భారం లేదు, దారిలో భయం లేదు. %జూూహీూజ% అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులో ఎలాంటి తప్పు లేదని కోర్టులో మేమే నిరూపిస్తాం," అని చెప్పారు.

ఇక శ్రీలంక పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ మత్స్యకారుల సమస్య గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి లేఖ ద్వారా సమస్యను తెలియజేసినా కూడా, ప్రధాని స్పందించలేదని, తమిళనాడు మత్స్యకారులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

# టాస్మాక్ వ్యవహారంలో డీఎంకే ప్రభుత్వం తప్పు : ఎడప్పాడి



**విల్లివాకం న్యూస్:** ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిస్వామి సోమవారం మీడియాతో సమావేశమయ్యారు. అప్పుడు ఆయన ఇలా అన్నారు. ప్రతిపక్ష పార్టీగా టాస్మాక్ అవినీతిపై మాట్లాడేందుకు అనుమతి కోరినా అనుమతి నిరాకరించారు. టాస్మాక్ వ్యవహారంలో డీఎంకే ప్రభుత్వం తప్పు అని తేలింది. టాస్మాక్ కేసును సుప్రీంకోర్టు మరో హైకోర్టుకు ఎందుకు తరలించింది? మన రాష్ట్రంలో కేసు కారణంగా డీఎంకే తప్పును మీడియాలో ప్రచురిస్తుందని భయపడింది. తమిళనాడులోని హైకోర్టు నిజాయితీ గల హైకోర్టు అని అందరికీ తెలుసు. టాస్మాక్ వ్యవహారంలో బాధ్యులను కఠినంగా శిక్షించాలి. ఎ.డి.ఎం.కె. నిర్వాహకులు మరియు స్వచ్ఛంద సేవకులు ఎవరికీ భయపడరు. కచ్చదీవిపై మీరు ఏమి దాచడానికి ప్రయత్నిస్తున్నారు? మత్స్యకారులకు లబ్ధి చేకూర్చే చిత్రణకు ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నట్లు ఎడపాడి పలని సామి ఆరోపించారు.

# ఏపీ ప్రజలకు తీపికబురు..

**-జూన్ 12, ముహూర్తం ఫిక్స్ చేసిన చంద్రబాబు..**



పాలనలో సాంకేతికత వినియోగానికి పెద్దపీట వేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలోనే చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ప్రజలకు సుపరిపాలన అందించేందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక సలహా మండలి ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ సలహా మండలిలో గేట్స్ ఫౌండేషన్, ఐఐటీ మద్రాస్ సహా వివిధ రంగాల నిపుణులు సభ్యులుగా ఉండనున్నారు.

మరోవైపు జూన్ 12 కల్లా వాట్సాప్ గవర్నెన్స్ పరిధిలోకి అన్ని పౌర సేవలను తీసుకురావాలని చంద్రబాబు ఆదేశించారు. మన మిత్ర వాట్సాప్ సేవలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్న చంద్రబాబు.. జూన్ 12 నాటికి డిజిటల్ రూపంలో అందించే అన్ని సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం 254 సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తోంది. అయితే 500 సేవల వరకూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించేందుకు అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇక ప్రత్యేక సలహా మండలి విషయానికి వస్తే ఏపీ ప్రజలకు మరింత మేలు చేసేలా ఎలాంటి కార్యక్రమాలు చేపట్ట వచ్చనే దానిపై ఈ సలహా మండలి అధ్యయనం చేసి, ప్రభుత్వానికి తగిన సూచనలు, సలహాలు అందివ్వనుంది.

మరోవైపు దేశంలోనే తొలిసారిగా మన మిత్ర పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభించింది. ఈ విధానం ద్వారా ప్రజలు తమ స్మార్ట్‌ఫోన్‌లలోని వాట్సాప్‌ను ఉపయోగించి వివిధ రకాల పౌర సేవలను సులభంగా పొందవచ్చు. 2025 జనవరి 30న ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి నారా లోకేష్ మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభించారు. మన మిత్ర సేవల కోసం ఏపీ ప్రభుత్వం 95523 00009 అనే నంబర్‌ను కేటాయించింది. తొలి దశలో 161 పౌర సేవలు అందుబాటులోకి తేగా.. ఆ తర్వాత వీటిని 254కు పెంచారు. జనన, మరణ ధృవీకరణ పత్రాలు , ఆస్తి పన్ను చెల్లింపులు, ట్రేడ్ లైసెన్సులు, దేవాలయాల దర్శన టికెట్లు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బస్ టికెట్లు, పరీక్షల హాల్ టికెట్లు వంటి వాటిని అందుబాటులోకి తెచ్చారు.

ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ఇంటి నుంచే సేవలు పొందేలా చేయడమే ఈ వాట్సాప్ గవర్నెన్స్ ఉద్దేశమని ప్రభుత్వం తెలిపింది. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి వేగవంతమైన, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలనను అందించడమే మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ లక్ష్యమని తెలిపింది.

# అడవి బిడ్డలకు అండగా కూటమి ప్రభుత్వం

- ఓట్లు, సీట్లు మాకు ముఖ్యం కాదు
- గిరిజనుల సంక్షేమమే మా ప్రభుత్వ ఆశయం
- 2018లో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు రోడ్ల పరిస్థితి చూసి ఆవేదన చెందా
- మూడు నెలల క్రితం రోడ్ల అభివృద్ధికి మళ్లీ వస్తానన్న మాటతో "అడవితల్లి బాట"తో మీ ముందుకి వచ్చాను
- వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఏజెన్సీ అభివృద్ధి కోసం రూ. 92 కోట్లు ఖర్చు చేసింది
- కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ. 1,005 కోట్లు మంజూరు చేసింది
- అడవితల్లి రుణం తీర్చుకోవడానికి ఏం చేయాలన్న ఆలోచనతోనే "అడవితల్లి బాట" కార్యక్రమం
- గిరిజన ప్రాంతాల యువత గంజాయి సాగు వీడి పర్యాటకం వైపు దృష్టి పెట్టండి
- గిరిజనులకు అండగా నిలబడే ప్రభుత్వం మాది
- అరకు నియోజకవర్గం, డుంబ్రీగూడలో "అడవితల్లి బాట" మొదటి దశ కార్యక్రమం ప్రారంభించి, ప్రసంగించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

'అడవినే నమ్ముకున్న గిరిపుత్రుల గురించి మనసుతో ఆలోచిస్తాం. వారి అభివృద్ధి, అభ్యున్నతి కోసం నిత్యం తపిస్తాం. మాకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదు. గిరి పుత్రుల సంపూర్ణ అభివృద్ధి, జీవనశైలి పెంపుదల ముఖ్యం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో గిరిజనుల అభివృద్ధికి రూ. 92 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోపే రూ.1005 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కేవలం మాటలు చెప్పి శంకుస్థాపన ఫలకాలు వేసి వెళ్లిపోవడం కాదని, వారం రోజుల్లోనే పనులు మొదలయ్యేలా, సకాలంలో పనులు పూర్తయ్యేలా చూసే బాధ్యతను తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గ్రామాల అనుసంధాన రోడ్లను నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టిన "అడవితల్లి బాట" కార్యక్రమాన్ని సోమవారం అరకు నియోజకవర్గం, డుంబ్రీగూడలో పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రూ. 1,005 కోట్లతో గిరిజన గ్రామాలను కలుపుతూ నిర్మించబోతున్న 558 రోడ్లకు సంబంధించి మొదటి దశలో పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. అడవితల్లి బాట కార్యక్రమం గిరిజన గ్రామాల రూపురేఖలు మార్చే వరకు నిరంతరం కొనసాగనుంది.

ఈ కార్యక్రమానికి శంకుస్థాపన అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "నేను మాటమీద నిలబడే మనిషిని. గిరిజనులు అంటే ఓట్లు.. సీట్లు అని ఎప్పుడూ చూడను. అడవి అంటే నాకు ప్రాణం. పచ్చని చెట్లను చూస్తే మనసు పులకిస్తుంది. అడవిని నమ్ముకుని బతికే గిరిబిడ్డల బతుకులను చూస్తే ఆవేదన కలుగుతుంది. 2018 పోరాట యాత్ర సమయంలో అరకులో వారం రోజుల పాటు పర్యటించాను. ఆ సమయంలో అడవి బిడ్డల కోసం ఏదైనా చేయాలని బలంగా సంకల్పించాను. వీరి వెతలు తీర్చేందుకు అధికారం ఉంటే బాగుంటుందని, గిరిపుత్రుల కోసం అధికారం ఇవ్వమని దేవుళ్లను కోరాను. అనుకున్నట్లే ప్రజలు బలమైన నమ్మకంతో 164 సీట్లు కూటమికి కట్టబెట్టి అధికారంలో నిలబెట్టారు. మీరు పెట్టిన ఈ పెద్ద బాధ్యతను అంతే శ్రద్ధతో నిర్వర్తించాలని అనుక్షణం భావిస్తాను. మూడు నెలల క్రితం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించినప్పుడు రోడ్ల నిర్మాణం విషయంలో అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో వస్తానని మాటిచ్చాను. ఇప్పుడు అదే ప్రణాళికతో రూ. 1000 కోట్లకు పైబడి నిధులు తీసుకువచ్చి డోలీ మోతల రహిత ఏజెన్సీ సాకారానికి మీ ముందుకు వచ్చాను.

**గత ప్రభుత్వం నిధులను అడ్డగోలుగా వాడేసింది**

గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రోడ్లు ఉండాలి. గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో తక్కువ మంది జనాభాతో ఉంటాయి. వాటిని అనుసంధించాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం



తీసుకువచ్చింది. 500 జనాభా లోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలన్న గొప్ప సంకల్పానికి ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం ఉపయోగపడుతుంది. ప్రభుత్వంలో నిధులు లేని సమయంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు.

**అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి**

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గరకు వెళ్లి నేను అడిగిన పని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభివృద్ధికి రోడ్లు వేయాలని కోరాను. అడిగిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి రూ. 49 కోట్లు ఇవ్వడం చాలా సంతోషం కలిగించింది. అడవి తల్లిబాటకు ముఖ్యమంత్రి చంద్రబాబు బలం ఇచ్చారు. నేను ఓట్ల కోసమో.. రాజకీయం చేయడం కోసమో ఇక్కడికి రాలేదు. ఓట్ల కోసం రాజకీయం కోసం అయితే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ పేర్లు చెప్పేవాడిని కాదు. పార్టీలు, ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. పార్టీల మధ్య వైరుధ్య భావాలు ఉండడం సహజం. అలా సిద్ధాంత బేధాలు ఉన్నంత మాత్రాన శత్రువులు అయిపోరు. ప్రజల అభివృద్ధి కోసం కూర్చుని మాట్లాడుకుంటే చాలా పనులు అవుతాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలోని 13,326 పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు సంబంధించిన నిధులను పెంచాం. గత ప్రభుత్వంలో ఎన్నికయిన గ్రామాల సర్పంచులు అని చూడకుండా ఆ నిధులను మంచి కోసం వారికి అందించాం. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం. అరకు వస్తున్న సమయంలో చుట్టూ కొండలు, లోయలు, టేకు మొక్కలు, జీడి తోటలు, రిసార్టులు, గిరిజన గృహాలు, పచ్చదనం చిగురిస్తున్న అందాలు కనిపించాయి. అడివితల్లికి ఏదో చేయాలన్న ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమమే అడవితల్లి బాట కార్యక్రమం. అరకు ప్రాంతం ఒక అద్భుతం. టూరిజం పూర్తి స్థాయిలో ఇక్కడ అభివృద్ధి చెందాలి. దేశం మొత్తం అరకు వైపు చూసేలా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలి. కూటమి ప్రభుత్వం అడవితల్లి బాటలో చేపట్టిన పనులు వారంలో ప్రారంభం అవుతాయి. అతి త్వరలో పూర్తవుతాయి. మారుమూల గిరిజన గ్రామాలను సైతం అనుసంధానం చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. రాష్ట్రంలో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ లేదు. ప్రస్తుతం అడవితల్లిబాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నాం. మిగిలిన గ్రామాలకు కూడా సమీపకాలంలో పూర్తి చేస్తాం.

**మాకు తన మన బేధం లేదు**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నిధులను ఖర్చు చేయడంలో బాధ్యతగా ఉంటాం. ఎక్కడ నిధులు ఖర్చు చేయాలి. ఎక్కడ లేదు అన్నది పూర్తిగా పరిశీలన చేశాకే ఖర్చు చేస్తాం. మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయం. ఓట్లు వేసిన వారు తరతమ బేధం కూటమి ప్రభుత్వానికి లేదు. మీరు మా వాళ్లు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. పెదపాడు గ్రామానికి వెళ్లిన తర్వాత అక్కడ ప్రజలు కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వాటికి పరిష్కారంగా 12 పనులను మంజూరు చేశాం. అరకు ప్రాంతంలో యువత గంజాయి సాగు వైపు మళ్లవద్దు. గంజాయి తీసుకోవడానికి



అలవాటు పడవద్దు. గంజాయ సమస్యను కూటమి ప్రభుత్వం సామాజిక, ఆర్థిక సమస్యగా భావిస్తోంది. కక్ష సాధింపులు ఏ మాత్రం లేకుండా గంజాయి నిర్మూలనకు నడుం బిగించాం. గంజాయి సాగువల్ల నేరాల్లో ఇరుక్కుంటే, దాన్ని వాడడం వల్ల ఆరోగ్యం నష్టపోతారు. స్థానికంగా ఉన్న యువత పర్యాటకం వైపు దృష్టి సారించండి. దీనిలో అపార అవకాశాలు ఉన్నాయి. చాపరాయి దగ్గర బ్రిడ్జి కావాలని కోరారు. పర్యావరణ అనుకూల బ్రిడ్జిని ఇక్కడ నిర్మించాలి. దానికి ఒక చక్కటి పరిష్కారం వెతుకుదాం. నాకు సమయం ఇవ్వండి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతల కష్టం తప్పుతోంది. అనంతగిరి మండలం, పొలంగూడ గిరిజన గ్రామంలో బీటీ రోడ్డు వేయడంతో ఆ గిరిజన గ్రామంలో అంబులెన్స్ కూత మొదటి సారి వినిపించింది. ఈ అభివృద్ధి కార్యక్రమాల వల్ల మా కూటమి ప్రభుత్వానికి డబ్బులు వస్తాయనో ఓట్లు వస్తాయనో కాదు. మీ కష్టం కూటమి ప్రభుత్వ కష్టంగా భావిస్తోంది. కూటమి ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుంది. ప్రజలతో మమేకమై తిరిగితే గిరిజనుల బాధలు, వేదనలు తెలుస్తాయి. నేను కూడా మా నాయకులకు అదే చెబుతాను.

**కాఫీ తోటలు పెరగడం వల్ల ఉపాధి మెండుగా లభిస్తుంది**

అరకు కాఫీ దేశానికి ప్రసిద్ధి. ప్రస్తుతం అరకులో కాఫీ తోటలు 2.25 లక్షల ఎకరాల్లో ఉన్నాయి. మరో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు పెంచేందుకు, ఎత్తయిన ప్రాంతాల్లో ఉద్యానవనాలు పెంచేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి సాయం చేయాలని కలెక్టర్ కోరారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి వెంటనే పనులను చేసేందుకు అనుమతులు ఇచ్చేలా ప్రయత్నిస్తాం. ఏ మాత్రం అవకాశం ఉన్నా అరకు ప్రాంతంలో కాఫీ తోటల పెంపుదలకు ప్రోత్సాహం ఇస్తాం. కాఫీ ఉత్పత్తుల సాగు పెరిగితే స్థానిక యువతకు ఉపాధి మెండుగా లభిస్తుంది. దీనివల్ల అరకు ప్రాంతంలో ప్రజల జీవన శైలి మెరుగవుతుంది. కలెక్టర్ ఇచ్చిన సూచనపై దృష్టి సారిస్తాం.

**మూఢ నమ్మకాలు వద్దు.. అడవులను కాపాడండి**

ఇంకా ఏజెన్సీ ప్రాంతాల్లో చేతబడి, చిల్లంగి వంటి మూఢ నమ్మకాలు అధికంగా ఉన్నట్టు పోలీసుల చెబుతున్నారు. మూఢ నమ్మకాలతో ఇటీవల 9 మందిని హత్య చేసినట్టు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. ఈ కాలంలోనూ మూఢ నమ్మకాలు నమ్మడం సహేతుకం కాదు. మన మనసులో మంచి ఉంటే సాధించాలన్న బలమైన సంకల్పం ఉంటే మనల్ని ఎవరూ అడ్డుకోలేరు. నన్ను అసెంబ్లీలోకి అడుగు పెట్టనివ్వం అన్న వాళ్లే ఇప్పుడు అసెంబ్లీలో అడుగుపెట్టలేకపోతున్నారు. మనసులో మంచి ఉంటే ఎదుటి వాళ్లు చెడు చేసినా మన సంకల్ప బలం మనల్ని కాపాడుతుంది. మనసుకు మెదడుకు మించిన శక్తి మరోకటి లేదు. ఒక మంచిని బలంగా కోరుకుంటే ఖచ్చితంగా అవుతుంది. మూఢ నమ్మకాల వైపు మళ్లవద్దు. పోలీసులు దీనిపై చైతన్యం నింపేలా వికాస్ అనే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం. చట్టాలను చేతులోకి తీసుకోవద్దు. అడవులపై కూడా నిర్లక్ష్యం వీడండి. సిగిరెట్లు తాగి నిర్లక్ష్యంగా పడవేయడం. అడవుల్లో చిన్న చిన్న మంటలు పెట్టడం వంటిపనులు చేయొద్దు. దీని వల్ల పెను నష్టం జరుగుతుంది. అమెరికాలోని లాస్ ఏంజల్స్ కార్చిచ్చు ఎంతటి విపత్తుని మిగిల్చిందో చూశాం అడవుల్లో కార్చిచ్చుల వల్ల మూగ జీవాలు యాతన అనుభవిస్తాయి.

**బంగారు భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం అవసరం**

ప్రజల మనసులు గెలుచుకోవాలంటే వారికి వారి అవసరాలు, సౌకర్యాలు, వసతులు తీర్చే ప్రభుత్వం కావాలి. అలాంటి ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి మన్యం ప్రాంతంలో కూటమి ప్రభుత్వ పతాకాలు రెపరెపలాడాలి. మేము ఓట్ల కోసం ఏ పని చేయడం లేదు. కానీ మేము చేసిన అభివృద్ధి, గిరిజనుల కోసం పడే తపనే మమ్మల్ని ఏజెన్సీ ప్రాంతంలో నిలబెడుతుంది. రాష్ట్రంలో 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం ఉండాలి. అప్పుడే విభజన గాయల నుంచి, గత ప్రభుత్వం ఏర్పరిచిన దెబ్బల నుంచి బయటపడగలం. దీనికి ప్రజల ఆశీస్సులు కావాలి. చిన్నాభిన్నం అయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కదిద్దుతున్నారు. నేను ఎల్లప్పుడూ మీ మధ్యనే ఉంటూ మీ కష్టాలు వింటూ మీతోనే నడుస్తాను. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా అవసరం" అన్నారు.

ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంఛార్జ్ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, ఆర్జీసీ రీజనల్ ఛైర్మన్ దొన్ను దొర పాల్గొన్నారు.

**అడవితల్లి బాట మొదటి దశ కార్యక్రమం వివరాలు**

**ప్రధాన మంత్రి జన్ మన్ పథకం**

(206 రహదారులు, 612.72 కిలోమీటర్ల మేర రోడ్లు, 239 అనుసంధాన గ్రామాలు, రూ. 555.61 కోట్ల నిధులు)

లి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

(343 రోడ్లు, 367 అనుసంధాన గ్రామాలు, 471.63 కిలోమీటర్ల రోడ్లు, రూ. 399.66 కోట్ల నిధులు)

లి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నిధులు

(9 రోడ్లు, 19 అనుసంధాన పంచాయతీలు, 48.85 కిలోమీటర్ల మేర రోడ్లు, రూ. 49.73 కోట్ల నిధులు)

# అమెరికా సుంకాలతో ఆక్వా రంగ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

- సమస్యకు పరిష్కారం చూపేందుకు భాగస్వాములతో కమిటీ ఏర్పాటు
- ప్రస్తుత సమస్య పరిష్కారం చూపడం, భవిష్యత్ ప్రణాళిక అందించడం కోసం కమిటీ
- 100 కౌంట్ రొయ్యలకు రూ. 220 కన్నా తగ్గించొద్దని కొనుగోలుదారులకు నిర్దేశం
- రొయ్యల చెరువులకు ఫ్రెష్ వాటర్ ఇచ్చేందుకు అంగీకారం తెలిపిన ముఖ్యమంత్రి



అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వారంగాన్ని ఆదుకునే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్ర జీడీపీలో మత్స్య రంగం కీలకమైన భూమిక పోషిస్తుందని... సుంకాల కారణంగా సంక్షోభం ముంగిట ఉన్న ఆక్వా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు. సమస్యకు పరిష్కారం చూపేందుకు భాగస్వాములతో కమిటీ ఏర్పాటు చేద్దామని సిఎం ప్రతిపాదించారు. ప్రస్తుత సమస్యకు పరిష్కారం, భవిష్యత్ కు అవసరమైన ప్రణాళిక రూపొందించేందుకు కమిటీ సూచనలు చేయాలని సిఎం అన్నారు. ఆక్వా రైతులు, ఆక్వా రంగ నిపుణులు, ప్రభుత్వ అధికారులు, భాగస్వాములు, ఎంపెడా ప్రతినిధులు, ఎగుమతిదారులతో కమిటీ ఏర్పాటు చేసి మరింత లోతుగా సమస్యపై చర్చించి పరిష్కారం చూపేందుకు అవసరమైన సూచనలు ఈ కమిటీ చేయనుంది. ఈ కమిటీ సూచనల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. అమెరికా ప్రభుత్వ కొత్త సుంకాల కారణంగా ఎపిలో ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆక్వా రైతులు, ఆక్వా రంగ భాగస్వాములు, ఎగుమతి దారులు, ప్రభుత్వ అధికారులతో చంద్రబాబు చర్చించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి అభిప్రాయలను తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరించడానికి ఉన్న అవకాశాలపై వారితో మాట్లాడారు. ఆక్వా సాగులో 3 లక్షల మంది రైతులు ఉన్నారని... అలాగే, ఈ రంగం పై ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 50 లక్షల మంది ఆధారపడి ఉన్నారని వివరించారు. ఇప్పటికే అనేక సమస్యలతో కుదేలవుతున్న ఆక్వా రంగానికి కొత్త సుంకాలు మరింత నష్టం చేస్తాయని రైతులు, ఎగుమతి దారులు తెలిపారు. ఈక్వెడార్ వంటి దేశాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. అమెరికాతో కేంద్ర ప్రభుత్వం సత్వర సంప్రదింపులు జరిపేలా కేంద్రంతో మాట్లాడనున్నారు.

**అనూహ్య సమస్య... మద్దతుగా ఉంటాం**

ఆక్వా రంగానికి ఇప్పుడు వచ్చింది ఊహించని, అనూహ్య సమస్య అని...దీనికి భయపడిపోకుండా...అంతా కలిసి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. సమన్వయంతో ఉంటేనే ఆక్వా రంగం ముందుకు సాగుతుందని సిఎం అన్నారు. రైతులకు నమ్మకాన్ని కల్గించాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. ఆక్వాకు ఫ్రెష్ వాటర్ ఇవ్వడం వల్ల వైరస్ లు, వ్యాధులు తగ్గి...పంట నాణ్యత మెరుగుపడుతుందని రైతులు చెప్పగా....దీనికి సిఎం అంగీకారం తెలిపారు. గిట్టుబాటు ధర తగ్గకుండా చూడాలని కోరగా....100 కౌంట్ రొయ్యలకు రూ.220 ధరకు కొనుగోలు చేయాలని వ్యాపారులకు నిర్దేశించారు. దీనికి వ్యాపారులు కూడా సహకరించాలని అన్నారు. సౌత్ కొరియా, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోవడం వల్ల ఫలితాలు ఉంటాయని ఎగుమతి దారులు చెప్పగా... ఈ విషయంపై కేంద్రంతో మాట్లాడతామని సిఎం అన్నారు. ఇప్పటికే లేఖ ద్వారా కేంద్రం దృష్టికి తెచ్చామని... కేంద్రంతో సంప్రదింపులు జరుపుతామని అన్నారు. ఆక్వాలో భాగస్వాములుగా ఉన్న అన్ని వర్గాలు కలిసి సమిష్టిగా అడుగువేస్తేనే... ఈ రంగం నిలబడుతుందని సిఎం అన్నారు.

# మంగళగిరిని దేశంలోనే నెం.1 నియోజకవర్గంగా తయారు చేస్తా!

**-ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్నాకే మళ్లీ ప్రజలముందుకు**

**-అయిదేళ్లపాటు సేవలతో మంగళగిరి ప్రజల మనసు గెలిచా**

**-రూపాయి అవినీతి లేకుండా పేదలకు వెయ్యికోట్ల ఆస్తి పంపిణీ**

**-మనఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్**

మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా, భారతదేశంలో నెం. 1 నియోజకవర్గంగా మంగళగిరిని చేసే బాధ్యత నేను తీసుకుంటానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనఇల్లు %-% మనలోకేష్ కార్యక్రమంలో భాగంగా 3వరోజు యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో తాడేపల్లి మండలం కొలనుకొండకు చెందిన 231మందికి, పద్మశాలి బజార్ కి చెందిన 127మంది పేదలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... 2019 ఎన్నికల్లో తొలిసారి ఎన్నికల్లో మీ ముందు నిలబెడ్డా, నియోజకవర్గంపై పెద్దగా అవగాహన లేదు, మీ సమస్యలు తెలుసుకోలేకపోవడం, కేవలం ఎన్నికలకు 21రోజుల ముందు రావడంతో 5300 ఓట్ల తేడాతో ఓడిపోయా. ఓడినరోజు కొంచెం బాధ పడ్డా. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది, మంగళగిరి ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. అయిదేళ్లపాటు సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించా. సొంతగా 26సంక్షేమ కార్యక్రమాలను అమలుచేశా.

**సేవా కార్యక్రమాలతో మంగళగిరి ప్రజల మనసు గెలిచా**



ఎన్టీఆర్ సంజీవని పేరిట తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల మొబైల్ క్లినిక్ లు ఏర్పాటుచేశా. గ్రామాల్లో పేదల పెళ్లిళ్లకు గౌరవంగా బట్టలు పెట్టడం, ఉచితంగా ట్యాంకర్లతో తాగునీరు, పిల్లలు క్రికెట్ ఆడుకునేందుకు ప్లేగ్రౌండ్స్ ఏర్పాటుచేశాం, మంగళగిరి ప్రీమియర్ లీగ్ నిర్వహించాం. మహిళలు సొంతకాళ్లతో నిలబడాలని శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేశాం. 2024లో రెండోసారి మీ ముందుకు వచ్చా. గెలిస్తే ఎంత చేస్తానో ఆలోచించాలని, 53వేల ఓట్లతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరాను. ఎన్నికలకు ముందు సర్వేలో కుప్పం కంటే వెనుకబడి ఉన్నాం. ఆ తర్వాత ప్రజల్లో స్పందన చూశాక కుప్పం కంటే ఎక్కువ వస్తుందని చంద్రబాబుగారికి చెప్పాను. ఎవరూ ఊహించని విధంగా 91వేల మెజారిటీతో గెలిపించి శాసనసభకు పంపించారు. మంగళగిరిలో ఓడితే ఇబ్బంది అవుతుందని, 2స్థానాల్లో పోటీచేయమని కొందరు సన్నిహితులు చెప్పారు. 5సంవత్సరాలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసులను గెలుచుకున్నా, మంగళగిరి ప్రజల మధ్యే ఉంటానని చెప్పాను.

**రచ్చబండలో ఇచ్చిన హామీ మేరకే పేదలకు పట్టాలు**

ఎన్నికలకు ముందు రచ్చబండ కార్యక్రమానికి వచ్చినపుడు ఎక్కడ నివసించే వారికి అక్కడే రెగ్యులరైజ్ చేయమని స్థానికులు నాకు విజ్ఞప్తిచేశారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు 3వేలమందికి పట్టాలు అందజేస్తున్నాం. రెండోవిడతలో రైల్వే, ఎండోమెంట్ భూముల్లో నివసించేవారికి ఏడాది లోగా అందజేస్తాం. జటిలమైన అటవీ భూములు, ట్యాంక్ బండ్ లపై నివసించేవారికి 3వవిడతలో 3ఏళ్లలో తప్పనిసరిగా శాశ్వత పట్టాలు అందజేస్తా. ఎపి చరిత్రలో ఎక్కడా లేనివిధంగా మంగళగిరి కోసం జిఓ తెస్తే అది అందరికీ ఉపయోగపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా రెగ్యులరైజేషన్ కోసం 7వేలమంది దరఖాస్తుచేయగా, అందులో 4వేలమంది మంగళగిరి ప్రజలు ఉన్నారు. ఈరోజు 3వేలమందికి పట్టాలు ఇస్తున్నాం. పట్టాలు పొందిన లబ్ధిదారులు వాటిని రిజిస్టర్ చేసుకోవచ్చు, కుటుంబ అవసరాల కోసం పట్టాలు అమ్ముకునే హక్కు కూడా కల్పిస్తున్నాం. 5రోజుల్లో వెయ్యికోట్ల విలువైన భూములను ఉచితంగా అందిన్నాం. పేదల పట్టాల అంశాన్ని 2వ కేబినెట్ లో అప్రూవల్ తెచ్చాను.

**పారదర్శకంగా రూ.వెయ్యికోట్ల ఆస్తి పంపిణీ**

రచ్చబండలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నా. మంగళగిరి ప్రజల చిరకాల కోరిక అయిన వందపడకల ఆసుపత్రికి ఈనెల 13వతేదీన శంకుస్థాపన చేస్తాం. ఈ హాస్పటల్ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసే బాధ్యత ఎపిఎస్ఎంఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు గారిది. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో పోలీస్ స్టేషన్లు, పార్కులు, చెరువులు, చేనేత కార్మికులకు క్లస్టర్, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. వచ్చే ఎన్నికల్లో మళ్లీ మీ వద్దకు వచ్చేటప్పుడు ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్న తర్వాతే మీ ముందుకు వస్తా, అదే నా లక్ష్యం. నియోజకవర్గ ప్రజలంతా ఒక్కసారి ఆలోచించండి. మీ ఇల్లు కొలతలు తీసుకోవడానికి వచ్చినపుడు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు ఎవరివద్దా ఒక్క కప్పు కాఫీ తాగలేదు. స్వచ్ఛందంగా మీకు సేవచేయడానికి వచ్చారు. ఒక్కరూపాయి అవినీతిలేకుండా వెయ్యికోట్ల ఆస్తి పేదలకు అందించాం, అది ఎన్ డిఎ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి లోకేష్ చెప్పారు.

## మంగళగిరిలో సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్



**-చేనేత చీరను కొనుగోలు చేసి తన అభిమానాన్ని చాటుకున్న మంత్రి లోకేష్**

ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో మంగళగిరి తెనాలి రోడ్డు, బాప్టిస్ట్ చర్చి వద్ద జొన్నాదుల శ్రీనివాసరావు, జొన్నాదుల సాయికుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ కు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. అనంతరం నందం అబద్దయ్య గారి మనవడు జొన్నాదుల సాయికుమార్ దంపతులను ఆశీర్వదించారు. షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని తొలిగా మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేసి చేనేతల పట్ల తన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానికీదేవి తదితరులు పాల్గొన్నారు

## 40ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం... మా కల నెరవేర్చారు!

**-రామినేని సంధ్య, కనకాల భవానీ, ఉండవల్లి.**



ఉండవల్లి కొంతప్రాంతంలో నివసిస్తున్న మా కుటుంబాలు 40ఏళ్లగా పట్టాల కోసం ఎదురుచూస్తున్నాయి. వేం నివసించే ప్రాంతంలో పట్టాలు కావాలన్నది చిన్నప్పటి నుంచి మా పెద్దల కల. లోకేష్ బాబు మా చిరకాల కోరిక నెరవేర్చారు. 40ఏళ్లకలను లోకేష్ 10నెలల్లో నెరవేర్చారు. మాకు నోట మాటరావడం లేదు. గతంలో ప్రజాప్రతినిధులను పట్టాలు అడిగితే కొంత ప్రాంతంలో సాధ్యం కాదని చెప్పారు. లోకేష్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు. మాకు స్వయం ఉపాధి కోసం స్త్రీశక్తి పథకం ద్వారా కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లు కూడా అందజేశారు. అన్నివిధాలా లోకేషన్న మాకు అండగా నిలుస్తున్నారు. లోకేష్ లాంటి వ్యక్తి మా ఎమ్మెల్యే కావడం గర్వంగా ఉందన్నారు రామినేని సంధ్య, కనకాల భవానీ..

## ఏపీకి కేంద్రం భారీ శుభవార్త..

**-మోదీ పర్యటనకు ముందే తీపికబురు..**

ఈ నేపథ్యంలో ముందస్తుగా నిధులు ఇవ్వాలంటూ సీఆర్డీఏ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. సీఆర్డీఏ వినతి మేరకు కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది.

మరోవైపు అమరావతి నిర్మాణ పనులను రీలాంఛ్ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. 2014లోనూ అమరావతి నిర్మానికి ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వాలు మారటంతో అమరావతి నిర్మాణానికి ఆటంకం ఏర్పడింది. ఇప్పుడు మరోసారి ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి రావటంతో అమరావతి నిర్మాణ పనులు జోరందుకోనున్నాయి. ఈ నేపథ్యంలోనే అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా చేయనున్నారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ మూడో వారంలో మోదీ ఏపీ పర్యటనకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఇంకా ఖరారు కానప్పటికీ.. అమరావతిలో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం వెనుక ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తం 250 ఎకరాల్లో ప్రధాని మోదీ కార్యక్రమం నిర్వహించడానికి పనులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సామాన్య ప్రజలతో పాటు వీవీఐపీలు, వీఐపీలు వచ్చి పోయేందుకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 8 మార్గాలను గుర్తించి, వాటికి ఇంఛార్జిలను కూడా నియమించారు. అయితే ప్రధాని ఏపీ పర్యటన నేపథ్యంలో కేంద్రం నుంచి నిధులు విడుదల కావటం విశేషం.

## లోకేష్ చేసిన సాయం మాటల్లో చెప్పలేం


**-జంజనం పార్వతి, లక్ష్మణరావు, పద్మశాలి బజార్, తాడేపల్లి.**

తాడేపల్లి పద్మశాలి బజార్ లో 35ఏళ్లుగా నివాసం ఉంటున్నాం. ఇప్పటివరకు మేం ఉంటున్న ఇంటికి సంబంధించి మావద్ద ఎటువంటి కాగితం లేదు. లోకేష్ చేసిన చేసిన సాయాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాం. గతంలో ఎంతమంది చుట్టూ తిరిగినా పట్టించుకున్న నాథుడు లేడు. చాలా సంతోషంగా ఉంది. లోకేష్ మంగళగిరి ఎమ్మెల్యేగా వచ్చాక ఎంతో మార్పు కన్పిస్తోంది. పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కొండ ప్రాంతంలో ఉండటంతో మాకు తాగునీటి సమస్య ఉంది, కుళాయిలు కావాలని అడిగాం. ఆ సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు. మళ్లీ ఆయనే ఎమ్మెల్యే కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు జంజనం పార్వతి, లక్ష్మణరావు, పద్మశాలి బజార్, తాడేపల్లి.



## లోకేష్ మా ఇంటిబిడ్డలా భావిస్తున్నాం!

**-ఎస్ కె సైదులు, సర్దార్ బీ, పద్మశాలి బజార్, తాడేపల్లి**



లోకేష్ మాపై చూపుతున్న శ్రద్ధ చూస్తే కళ్లవెంట నీళు తిరుగుతున్నాయి. 37 సంవత్సరాలుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్నాం. పదినెలల్లోనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. లోకేష్ ను మా ఇంటి బిడ్డలా భావిస్తున్నాం. మాకు ఇద్దరు బిడ్డలు. ఇప్పటివరకు పట్టా లేకపోవడంతో ఆడపిల్లలకు పెళ్లిళు చేయలేకపోతున్నాం. ఇప్పుడు పట్టా ఇవ్వడంతో మాకు ధైర్యం వచ్చింది. గతంలో మాటలు చెప్పినవారే కానీ పట్టించుకున్న వారు లేరు. మహిళల స్వయం ఉపాధిపై శ్రద్ధ వహిస్తున్నారు. ఆడపిల్లలకు కుట్టుశిక్షణ ఇచ్చి, మిషన్లు అందజేస్తున్నారు. లోకేష్ లాంటి వ్యక్తి మా ఎమ్మెల్యేగా రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు ఎస్ కె సైదులు, సర్దార్ బీ.

## కుటుంబసభ్యుడిలా మాపై శ్రద్ధ వహిస్తున్నారు

**-జాలాది వాసంతి, కొలనుకొండ.**



నారా లోకేష్ మంగళగిరి శాసనసభ్యుడిగా వచ్చిన తర్వాత దీర్ఘకాలిక సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు. 16ఏళ్లుగా మేం పట్టాలకోసం ఎదురుచూస్తున్నాం. కుటుంబసభ్యుడిలా ప్రత్యేక శ్రద్ధ వహించి మా సమస్యను పరిష్కరించారు. పార్టీలతో సంబంధం లేకుండా మా ప్రాంతంలో ఉంటున్న వారందరికీ పట్టాలు ఇచ్చారు. గతంలో పనిచేసిన వాళ్లెవరూ ఈవిధంగా చేయలేదు. ఎన్నికలకు ముందు, తర్వాత కూడా మావద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నారు. మళ్లీ లోకేషే మా శాసనసభ్యుడిగా రావాలని కోరుకుంటున్నామన్నారు జాలాది వాసంతి..

**-చొక్కా ఆరోగ్యమేరి, కొలనుకొండ.**



నారా లోకేష్ మంగళగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక దీర్ఘకాలిక సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు. గత 19ఏళుగా మేం ఎదురు చూస్తున్న పట్టాల సమస్య పరిష్కరించారు. దీర్ఘకాలంగా తమ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను 10నెలల్లోనే పరిష్కరించారు. పారిశుధ్యం ఎంతో మెరుగుపడింది. మా గ్రామంలో సైడ్ కాల్వలు నిర్మించాల్సి ఉంది. అవి కూడా త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గతంలో నాయకులు మాటలు చెప్పి తర్వాత పట్టించుకునే వారు కాదు. లోకేష్ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నారు. ఆయన నేతృత్వంలో మంగళగిరి నియోజకవర్గం దేశంలో నెం.1గా నిలుస్తుందని నమ్ముతున్నామన్నారు చొక్కా ఆరోగ్యమేరి..

## చిన్న లాజిక్.. పెద్ద బెనిఫిట్.. దటీజ్ లోకేష్..!

ప్రజల నుంచి సమస్యలు తీసుకోవడమే. కానీ.. ఈ కార్యక్రమం ద్వారా.. సభలు సమావేశాలు.. పెట్టిన దానికంటే కూడా.. ఎక్కువగా ప్రభుత్వానికి పేరు వచ్చింది.

దీనిని గమనించిన ప్రభుత్వం రెండో నెల నుంచి అధికారికంగానే ప్రజాదర్బార్‌ను చేపట్టింది. ప్రతి రోజూ.. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నారు. మొత్తానికి ఈ చిన్న లాజిక్.. ద్వారా నారా లోకేష్ మంచి మార్కులు వేసుకున్నారు. ఇక, ఇప్పుడు మరో చిన్న లాజిక్ ద్వారా.. ఆయన మరింత పేరు తెచ్చుకుంటున్నారు. అదే.. %-%మన ఇల్లు-మన లోకేష్%-% కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని ఇటీవలే ఆయన చేపట్టారు.

ఇది కూడా సర్కారు చేతికి మట్టి అంటే పనే లేని కార్యక్రమం. మహా అయితే.. ఒక వంద రూపాయల ఖర్చు అంతే. కానీ, ఇది నారా లోకేష్ పేరును.. ఓటు బ్యాంకును అమాంతం పెంచేసింది. ఇక ఈ కార్యక్రమం ద్వారా.. ఇళ్లు లేని పేదలు.. ప్రభుత్వం భూములను, స్థలాలను ఆక్రమించుకుని వేసిన ఇళ్లను క్రమబద్ధీకరించనున్నారు. వారు ఉంటున్న భూములను వారి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తారు. దీనిని వారి నుంచి పైసా తీసుకోరు. ప్రభుత్వం కూడా.. ఏమీ ఖర్చు పెట్టదు. కానీ.. ఇది పేదల్లో భారీ భరోసా నింపుతోంది. ప్రస్తుతం కేవలం మంగళగిరికే పరిమితమైన దీనిని రాష్ట్ర వ్యాప్తంగా వేరేపేరుతో విస్తరించే పనిలో ఉన్నారు

## ఇంత త్వరగా ఇస్తారని అనుకోలేదు... మాకు ఆస్తి కల్పించారు!

**-తుమ్మపూడి దేవి, ఓంకార లక్ష్మి, పొనుగుమాటి వెంకటనర్సమ్మ, నాగేంద్రమ్మ, ఉండవల్లి.**

మేము ఉండవల్లి కొండవాలు ప్రాంతంలో 22సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం. ఎన్నికల సమయంలో లోకేష్ బాబు మా ప్రాంతానికి వచ్చినపుడు పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చారు. అయితే ఇంతత్వరగా ఆయన మాకు పట్టాలు ఇస్తారని ఊహించలేదు. కాయకష్టం చేసుకుని జీవించే మాకు లోకేష్ ఒక ఆస్తి కల్పించారు. ఆయన చేసిన సాయాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాం. గతంలో ఎప్పుడు మమ్మల్ని వెళ్లిపొమ్మంటారోనని భయం వేసేది. లోకేష్ మంగళగిరి ఎమ్మెల్యే అయ్యాక ఎంతో మార్పు వచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో మంచి పనులు చేస్తున్నారు. పట్టాల గురించి గతంలో ఎంతోమందిని ఎన్నిసార్లు అడిగినా ప్రయోజనం లేకపోయింది. మా చిరకాల కోరిక నెరవేరినందుకు ఆనందంగా ఉంది. లోకేష్ బాబుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు



చెబుతున్నామన్నారు తుమ్మపూడి దేవి, ఓంకార లక్ష్మి, పొనుగుమాటి వెంకటనర్సమ్మ, నాగేంద్రమ్మ..